






## ప్రతి ఒక్క పోలీసుకు విధులలో

# నిజాయితీ తప్పనిసరి

- సాయుధ పోలీసుకు క్రమ శి క్షణ కీలకం
- ప్రతి ఒక్క పోలీసు కు సమాన మైన విధులను కేటాయించ లి
- ఆయుధాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలి
- సిబ్బందికి ఎలాంటి సమస్య లు, ఇబ్బందులు ఉన్నా పరి ష్కరిస్తానని హామీ
- ప్రతి ఒక్క రికార్డుల నవీకరణ ఎప్పటి కప్పుడు సక్రమంగా జరగాలి
- పోలీసు సాయుధ కార్యాల యాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ
- సాయిధ కార్యాలయంలోని అ న్ని విభాగాలను పరిశీలించి అ ధి కారులకు సూచనలు ఇచ్చి న జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 1, (ప్రజా జ్యోతి)

సాయుధ పోలీసు సిబ్బందికి క్ర మశిక్షణతో పాటు నిజాయితీ తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ తెలియజేశారు. వార్షిక తని ఖీ లలో భాగంగా స్థానిక పోలీ సు సాయుధ ముఖ్య కార్యాల యాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించా రు. మొదటగా హెడ్ క్వార్టర్ రి జర్వ్ ఇన్స్పెక్టర్ డి. వెంకటి పూ ల మొక్క అందజేసే స్వాగతం పలికారు, సాయుధ పోలీసు సి బ్బందిచే ఏర్పాటుచేసిన గౌరవ వందనాన్ని జిల్లా ఎస్పీ స్వీకరిం చి, సిబ్బందితో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. సిబ్బందికి కేటాయించిన కిట్ ను పరిశీలించి వారికి సంబంధిం చిన ఆర్టికల్స్ ను వారికి అంద జేయాలని సూచించారు.

03

## మంచిర్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి ఉద్యోగులు నిరంతరం కృషి చేయాలి

- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మొదటి స్థానంలో ఉండడానికి జిల్లాలోని ఉద్యోగులందరూ కృషి చేయాలి



03

## ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్యదర్శి, సర్పంచ్



**నిర్మల్, జనవరి 01 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర బీజేఎల్పి నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం సందర్భంగా పుష్పగు చ్ఛం అందించి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపిన బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి, సర్పంచ్ రాచకొండ సాగర్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అంకం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. గ్రామ అభివృద్ధి పనుల కొరకై మరియు పలు అంశాలపై చర్చించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందిస్తూ గ్రామాభివృద్ధి కొరకు తోడ్పాటును అందిస్తారని తెలపడం జరిగింది.

# ప్రతి ఒక్క పోలీసు కు విధుల లో నిజాయితీ తప్పనిసరి





ఎట్టి పరిస్థితుల్లోనూ విధులను నిఖ ర్ల క్ష్యాన్ని వహించకూడదని తెలిపారు. సిబ్బంది కేటాయిం చిన విధులను సమయపాలన పాటిస్తూ సక్రమంగా నిర్వహిం చాలి అని తెలిపారు. నిర్లక్ష్యం గా వ్యవహరిస్తూ విధులకు అనవసరంగా గైర్హాజరైన వారి పై శాఖ పరమైన చర్యలు తీసు కుంటామన్నారు. పోలీసు సా యుధ కార్యాలయంలో ఉన్న టువంటి ప్రతి ఒక్క ఆయుధా న్ని పూర్తిగా శుభ్రప షరుస్తూ ఉండాలని తెలిపారు. యువ పోలీసులకు సాంకేతికపరమైన విధులను కేటాయించడం జరుగు తుందని, ఉత్సాహం ఉన్నవారికి సంబంధిత విభాగాలలో విధులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు సాయుధ పోలీసులు సంసిద్ధంగా ఉంటూ ఎల్లవేళలా అప్రమత్తమై ఉండాలని సూచించారు. విధులలో ఎలాంటి సమస్యలున్న, ఇబ్బందులున్న తన వద్దకు వచ్చి తెలియజేయాలని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా క ృషి చేస్తానని తెలిపారు. సిబ్బంది వారికి ఉన్నటువంటి సెలవు దినాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పెషల్ పార్టీ సిబ్బంది విధులలో లాఠీ ని తప్పకుండా తీసుకువెళ్లాలని సూచించారు. సిబ్బంది విధులను రొటేషన్ పద్ధతిలో నిర్వహించాలని అధికారులకు సూచించారు. పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరికి విడతలవారీగా సమానమైన విధులు కేటాయించి ఎలాంటి భేద భావాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఉన్న మోటార్ వెహికల్ అధికారి కార్యాలయాన్ని మరియు పోలీసులు వినియోగిస్తున్న వాహనాలను, వాటి రికార్డులను పరిశీలించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని స్టోర్స్ విభాగాన్ని పరిశీలించారు. తదుపరి హోంగార్డ్ కార్యాలయము ను పరిశీలించి హోంగార్డు సిబ్బంది చేస్తున్న విధులపై పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను తెలుసుకొని వారు సర్వీస్ నందు చేసిన విషయాలను ఒక రికార్డు నందు పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టీ మురళి, ఎన్ చంద్రశేఖర్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు రాకేష్, గోపి,విజయ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా మ ద్యం విక్రయిస్తున్న దాబా ఓనర్ పై కేసు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 1, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా సార్ మేడి గా తొడసం అమృత్ రావ్ నియ మిత్రులయ్యారు. గత కొంత కాలంగా సిరికొండ మం డలంలోని రిమ్మ సార్ మేడి గా కొనసాగుతున్న తొడసం అమృ త్ రావ్ ను ఆదివాసి గిరిజను లు జిల్లా సార్ మేడి గా ఎన్ను కున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కేంద్రంలో గోండ్వానా పంచాయత్ రాయి సెంటర్ ఆ ధ్వర్యంలో గురువారం 39 వ,, వార్షిక మహసభ నిర్వహించా రు. ఇంతకాలం జిల్లా సార్ మె డిగా దుర్గుపటేల్ కొనసాగా రు. ఆయన పదవీ కాలం ము గిసిన సందర్భంగా ఉట్నూర్ కేంద్రంలో 39 వ,, వార్షిక మ హాసభ నిర్వహించారు. జిల్లా లో ఉన్న ఆయా గ్రామ సార్ మెడీలు, పటేళ్లు, కలిసి నూత న జిల్లా సార్ మేడిని ఎన్నుకో వాలని నిర్ణయించి సిరికొండ మండలం రిమ్మ గ్రామానికి చెం దిన తోడోషం అమృత్ రావు ని నూతన జిల్లా సార్ మెడిగా ఏ కగ్రీవంగా ఎన్నుకునడళి7:52 ్రావీ, 1/1/20268 ం91 70751 71837: ూూూూళి8:13 ్రావీ, 1/1/20268 ం91 70751 71837: నిబంధనలకు విరుద్ధంగా మ ద్యం విక్రయిస్తున్న దాబా ఓనర్ పై కేసుఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో ఫ్రెం డ్స్ దాబా పై కేసు నమోదుదాబా యజమానులు నిర్వాహ కులు నిబంధనలకు లోబడి వ్యాపారం నిర్వహించాలిఅసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారిపై చర్యలు తప్పవుఇచ్చోడ సీఐ ఎస్ హెచ్ ఓ బం డారి రాజుఇచ్చోడ, జనవరి 1, (ప్రజా జ్యోతి)నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చోడ మండలం బజార్ హ త్నూర్ వెళ్లే దారిలో ఉన్నటు వంటి ఫ్రెండ్స్ దాబా యజమా ని చంద్రశేఖర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఇచ్చోడ ఎస్ హెచ్ఓ సిఐ బండరి రాజు తెలిపారు. గత కొద్దిరోజులుగా వైన్స్ షాప్ నుండి అక్రమంగా మద్యం తీసుకువచ్చి దాబా లో మద్యం అమ్ముతున్నట్లు సమా చారం రాగా తనిఖీ చేసిన సి బ్బందికి మద్యం అమ్ముతున్న ట్లు పట్టు పడడం జరిగిందని తెలిపారు. దాబాలలో ఎలాం టి అసాంఘిక కార్యకలాపాల కు అనుమతులు లేవని, అను బంధనలో అతిక్రమించిన ధా బా యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బోరంచు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 1, (ప్రజా జ్యోతి):** నూతన సంవత్సరం 2026 సందరరేగా తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఆది లాబాద్ జిల్లా సూపరింటెండెం ట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) అఖిల్ మహాజన్‌ను కలిసి హ ృదయ పూర్వక శుభాకాంక్షలు తెలి పా రు. గురువారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో వారి కిపుష్పగుచ్చమ్ అందజేసి శా లువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు.ఈ కార్యక్రమం లో మావ ల సర్పంచ్ ధర్మపురి చంద్ర శేఖ ర్, ఎన్. సుదర్శన్, కె ప్రభాకర్ రెడ్డి, దండు మధుకర్, టి. వినో ద్, ఇమ్రాన్, సత్యనారాయణ, అట్ల గోవర్ధన్ రెడ్డి, ఎస్ కె అలీ మ్, రహీం ఖాన్, సురేష్ కుదు ర్పాక సమ్ము, అఫ్సర్ తదితరు లు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**నిర్మల్, జనవరి 01 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు కలెక్టర్ అభిలాష అభినవ్ కు నూతన సంవత్సరం సందరరేగా గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా కలెక్టర్ కు నోటు పుస్తకాలు, పూల మొక్కలు, పుష్ప గుచ్చాలను అందించారు. మిఠాయిలు తినిపించి, కేకులు కట్ చేశారు. పలు శాఖల, ఉద్యోగ సంఘాలకు చెందిన డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులకు ఉద్యోగులకు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత సంవత్సరం ఉద్యోగులందరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, జిల్లా ప్రగతిలో కీలక ప్రాత్ర పోషించారని తెలిపారు. ఈ ఏడాదిలో కూడా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు. కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ తో పాటు, రెవెన్యూ, పంచాయతీ, జిల్లా పరిషత్, విద్య, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ, ఖజానా, వ్యవసాయ, గ్రామీణాభివ ృద్ధి, ప్రణాళిక, పౌర సరఫరాల, యువజన క్రీడల, భూ కొలతల శాఖల అధికారులు, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

**గోడప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, జనవరి 01 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలు -2026 కు సంబంధించి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 01 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగేలా రోజువారిగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీవో దుర్గాప్రసాద్, డిపిఆర్ఓ విషు?వర్ధన్, రవాణా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలకు,సిబ్బందికీ నూ తన సంవత్సర శు భాకాంక్షలు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బంది



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 1 (ప్రజా జ్యోతి):** నూతన సంవత్సరం 2026సం దర్భంగా జిల్లా ప్రజలకు, పో లీ సు సిబ్బంది, వారి కుటుంబ స భ్యులకు అందరికీ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ శు భాకాంక్షలు తెలిపారు. గురు వారం స్థానిక పోలీసు క్యాంపు కార్యాలయం లో జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు సిబ్బంది సమ క్షంలో వేడుకలను ఘనంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా ఎస్పీకి ప్రజ లు, అధికారులు పుష్పగుచ్ఛం, పూల మొక్కలు అందజే సినూ తన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది సంవత్సర కాలం పా టు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా, విజయవంతంగా కొన సాగాలని, ప్రజలకు నిస్వార్థ మైన సేవలందిస్తూ, ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చే యాలని ప్రతి ఒక్కరికి అభినం ద నలు తెలియజేశారు. జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ప్ర జలకు ఎల్లవేళలా అందుబా టులో ఉంటూ అసాంఘిక కా ర్యకలాపాలు చోటు చేసుకో కుండా, శాంతి భద్రతల పరిరక్ష ణలో నిరంతరం నిర్విరామంగా విధులను నిర్వర్తిస్తూ సేవ లం దించాలని సూచించారు. సి బ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి ప్రతి ఒకరు మరింత నూతన ఉత్సాహంతో ఈ సంవత్సరం విధులను నిర్వర్తించాలని సూ చించారు. ప్రజా రక్షణలో జిల్లా పోలీసు యంత్రాంగం నిరంత రం పాటుపడుతూ పరిరక్షిస్తూ ఉంటుందని తెలిపారు. ఆది లాబాద్ జిల్లా పోలీసులు ప్రజ లకు మరింత చేరువై సేవలంది స్తూ జిల్లా పోలీసుల కీర్తి ప్రతిష్ట లను ఉన్నత స్థాయికి చేర్చాల ని సూచించారు. ఈ సందర్భం గా జిల్లాలోని ప్రముఖులు నూ తన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా ఎస్పీకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎ ఎస్పీ పి మౌనిక ఐపీఎస్, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీ ఎ స్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, పోలీసు కార్యాల యం ఏవో భక్త ప్రహ్లాద, సిఐ లు, ఎస్ఐలు, రిజర్వ్ ఇన్స్పెక్ట ర్లు, రిజర్వ్ సిబ్బంది, ఎన్ఐబి, స్పెషల్ బ్రాంచ్, ఫింగర్ ప్రింట్, డిసిఆర్బి, ఐటి కోర్, పోలీసు ముఖ్య కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 39 లక్షల విలువచేసే 200 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అంద జేత

**సీఈఐఆర్ లో ఫిర్యాదు చేయాలి : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 1, (ప్రజా జ్యోతి):** ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జర గని సందర్భంలో మన కు అ త్యంత విలువైనది, తక్కువ స మయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫో న్. మొబైల్ ఫోన్ లో అన్ని వి వరాలు, అన్ని జ్ఞాపకాలు, అ న్ని లావాదేవీలకు సంబంధిం చిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగ లించబడటం జరుగుతుంది. తిరిగి వాటిని సంపాదించాలం టే, ఈ సందర్భంలో బాధితు లు వెంటనేష్ట్రీజూం://�షఒ.ఎవఅతీ.స్త్రశీజ.ఱఅ అనే వెబ్సై ట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీ స్ స్టేషన్ లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆది లాబాద్ జిల్లా నందు ఇలా పో గొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పిఎస్ ప్రత్యేకంగా రికవరీ బృం దాన్ని ఏర్పాటు చేశారని, ఇలా జిల్లా ఎస్పీ ఆదేశాలతో వీరు గ త 40 రోజుల వ్యవధిలో దా దాపు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి బాధితులు పో గొట్టుకున్నటువంటి, దొంగలించబడినటువంటి 200 మొబై ల్ ఫోన్ లను తిరిగి రాబట్టడం జరిగింది. ఇలా ఇంత మొత్తం లో రాబట్టడం జిల్లా చరిత్ర లో నే ప్రథమం, మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు దా దాపు మధ్యతరగతి కుటుం బీ కులు, బీదవారు వారు ఎంత గానో కష్టపడి కొనుక్కున్న మొ బైల్ ఫోన్ను తిరిగి వారికి అంద జేయాలని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎ స్ ఈ బృందాన్ని ఏర్పాటు చే యడం జరిగింది. ముఖ్యంగా మొబైల్ ఫోన్ దొంగతనాలు జ రిగే ప్రాంతాలు రైతు బజార్, రి మ్స్, రైల్వే స్టేషన్, బస్టాండ్, ఇళ్లలో దొంగతనాలు, బంధు వులకు ఫోన్ చేస్తానంటూ ఫో న్ తస్కరించడం లాంటివి జ రుగుతున్నాయని వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని జా గ్రత్తలు పాటించాలని తెలిపా రు. మొబైల్ ఫోన్లను తిరిగి ఇ చ్చే క్రమంలో గురువారం స్థాని క పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమా వేశం మందిరంలో ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొ ట్టుకున్న, చోరీకి గురైనటువం టి బాధితులకు




200 మొబైల్ ఫోన్లు (దాదాపు 39.1 లక్షల వి లువ చేసే )




వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేయడం జరిగిం ది. నూతన సంవత్సరం సంద ర్భంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి అందుకున్న బా ధితులు సంతోషం వ్యక్తం చే స్తూ, జిల్లా ఎస్పీకి ప్రత్యేక ధ న్యవాదాలు కృతజ్ఞతలు తెలి పారు. దొంగ మొబై ల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబ డతాయని హెచ్చరించారు. ముఖ్యంగా రాబట్టిన మొబైల్ ఫోన్లు ఉత్తర భారతదేశంలో ఉండటం వాటిని ప్రత్యేక బృం దం ఆధ్వర్యంలో తిరిగి రాబట్ట డం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఏఎస్పీ పి మౌనిక ఐపీఎస్, శిక్షణ ఐపి ఎస్ రాహుల్ కాంత్, అదిలా బాద్ డి.ఎస్.పి .ఎల్ జీవన్ రె డ్డి, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ పి గోపి కృష్ణ, ఎం ఎ రియాస్, మజీద్, త్రిశూల్, అ న్వేష్, నవనీత్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.



# డి సి హెచ్ ఎస్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ యు కాశీనాథ్ పలువురి సన్మానం

ఖానాపూర్ జనవరి 1 (ప్రజా జ్యోతి ) ఇదివరకు జిల్లాలో పనిచేసిన డి సి హెచ్ ఎస్ డాక్టర్ బి సురేష్ పదవి విరమణ పొందడంతో ఆయన స్థానంలో బైంసా ఏరియా హాస్పిటల్ లో సివిల్ సర్జన్ సూపరెంటెంట్ గా పని చేస్తున్న డాక్టర్ యు కాశీనాథ్ డిసిహెచ్ఎస్ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు రెండుసార్లు వినూత్న సేవలు అందించిన సేవలు మరువలేని అన్నారు ప్రస్తుతం బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ యు కాశీనాథ్ ఆహ్వానిస్తూ సన్మానం చేశారు మీ సందర్భంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ మెడికల్ ఉద్యోగ సంఘాల రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కుమారం శ్రీనివాస చారి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన డాక్టర్ కాశీనాథ్ బాధ్యతలు స్వీకరించడం హర్షనీయమన్నారు సందర్భంగా పలువురు డాక్టర్ సందీప్ తో పాటు పలువురు డాక్టర్లు సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు

# కలెక్టర్ కు శాలువాలు స్వీట్లకు బదులు పె న్నులు అందజేసిన జన విజ్ఞాన వేదిక సభ్యులు



ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 1, (ప్రజా జ్యోతి)జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గురువారం జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలె క్టర్ కి 20 పిల్లల సైన్సు పుస్త కాలు అందజేసి నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలియ జే శారు. ఈ పుస్తకాలను కలెక్టర్ గాంధీ పార్కులో ఏర్పాటు చే సిన పిల్లల గ్రంథాలయంలో పి ల్లలకి అందుబాటులో ఉంచు తానని చెప్పి తెలిపారు. ఈ కా ర్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్ ,జిల్లా అధ్య క్షులు ఉమాకాంత్, ప్రధాన కా ర్యదర్శి పెంటపర్తి ఉషన్న, నా గరాజు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన సంగెం నవీనలక్ష్మణ చాంద



**జనవరి1 (ప్రజా జ్యోతి):** మండలంలోని మునిపెల్లి గ్రామానికి చెందిన సంగెం నవీన అండర్ 14జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక కావడంతో సోమవారం వికారాబాద్ జిల్లాలో తాండూర్ మండలంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో నవీన ఉత్తమ ప్రతిభ కనబరిచింది. జాతిస్థాయికి ఎంపిక కావటం విశేషం. నిర్మల్ లోని రవి హైస్కూల్ లో బెస్ట్ అవలేబుల్ పథకం ద్వార ఎనిమిదవ తరగతి చదువుతున్న నవీన గతంలో నిర్వహించిన మండల స్థాయి,జిల్లా స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ నెల 10 వ తేదీన రాజస్తాన్ లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననుంది. తల్లి దండ్రులు సంగెం సుజాత, గంగాధర్ వ్యవసాయం చేస్తుండటం గమనార్హం. జాతీయ స్థాయికి ఎంపికైన నవీనను పాఠశాల సిబ్బందితో పాటు గ్రామస్తులు నవీనను అభినందించారు.

# మంచిర్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి ఉద్యోగులు నిరంతరం కృషి చేయాలి

**జీమంచిర్యాల, 1, జనవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల నియోజకవర్గం ను అభివృద్ధి పథంలో నడపడానికి ఉద్యోగులు నిరంతరం కృషి చేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కోరారు . నూతన సంవత్సరమును పురస్కరించుకొని టీఎన్జీవో జిల్లా కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే కలిసి శుభాకాంక్షలు తెలిపారు . మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడారు . టీఎన్జీవో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి అధ్యక్షతాన జిల్లా కలెక్టర్ ను కుమార్ దీపక్ ను అలాగే మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ను వేరు వేరు గా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు . జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కూడా ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2026 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉండడానికి జిల్లాలోని ఉద్యోగులందరూ కృషి చేయాలని తెలిపారు . తదుపరి జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా , మంచిర్యాల నియోజకవర్గం ను అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం లోనే మొదటి స్థానంలో ఉండడానికి ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు . ఈ నూతన సంవత్సర వేడుకలలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ , కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజియా రాణి, రాంకుమార్, తిరుపతి, అంజయ్య , సంయుక్త కార్యదర్శి సునీత , ప్రభు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ అనురాగ్, ప్రచార కార్యదర్శి యూసుఫ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్ ప్రశాంత్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్ , బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ , లక్సెట్టిపేట యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్ , జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్ , కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## ఈ నూతన సంవత్సరంలో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలి



**మంచిర్యాల, 1, జనవరి ( ప్రజా జ్యోతి):** ఈ నూతన సంవత్సరంలో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్య తనిస్తూ, లక్ష్య ఉత్పత్తి సాధనలో యాజమాన్యం మరింత విశిష్ట కృషి చేయాలని, అలాగే ఉత్పాదకత పెంపు తో పాటు కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐఎన్టీయూసీనాయకులు సూచించారు. యూనియన్ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ నాయకులు శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ను , పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి అనిల్ కుమార్, డిజియమ్ పర్సనల్ ల ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నాయకులు మాట్లాడారు . స్పందించిన జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, సంస్థ పరమైన సంస్కరణలను కొనసాగిస్తూ, సంస్థ భవిష్యత్తు అభివృద్ధి మరియు కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ యూనియన్ నాయకత్వం యాజమాన్యానికి సహాయ, సహకారాలు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిగే స్వామి, తిరుపతి రాజు, జీవన్ జోయల్, ల్యాగల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మనోజ్, చంద్ర మోహన్, జీవన్ రావు. నాయకులు ఓరం జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కెరమేరి ప్రజలకు 2026 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు



**కెరమెరి జనవరి 01 ప్రజా జ్యోతి:** కెరమెరి మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సెడ్మాకి తుకారం కెరమెరి మండల్ ప్రజలకు 2026 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు శ్రేయోభిలాషులు, కార్మికులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు సహా మొత్తం ప్రజలకు శాంతి, సౌభాగ్యం మరియు అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు విజయం సాధించాలని, పల్లెలలో అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## జాన్సన్ నాయక్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు.



**జన్నారం,జనవరి1(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ దేవపాల- కుమార్, వార్డు సభ్యుడు నల్ల తిరుపతి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నోముల మధుసూదన్, డాక్టర్ అనమల శ్రీనివాస్, మూగల నరసయ్య, మామిడి రాజేందర్, సూర్నెల్ల కమలాకర్ లు గురువారం రోజున ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఉప సర్పంచ్ దేవపాల కుమార్, వార్డ్ సభ్యుడు నల్ల తిరుపతి,స్వల్ప ఓట్లతో ఓడిపోయిన ముల్కల్ల సత్తన్న లను జాన్సన్ నాయక్ ఘనంగా సన్మానించారు. కిష్టపూర్ గ్రామస్తులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామ యూత్ అధ్యక్షుడు గట్టు మహేష్ యాదవ్, మాజీ సర్పంచ్ సిదార్ల రమేష్, ముల్కల సత్తన్న, ముల్కల రమేష్, మూగల భాస్కర్, లక్ష్మణ్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ నాయకత్వంలో ఖేలో ఇండియా క ద్వారా యువతను క్రీడల్లో ప్రోత్సాహం అందిస్తున్నది

**మంచిర్యాల, 1, జనవరి ( ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ నాయకత్వంలో ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా యువతను క్రీడల్లో ప్రోత్సాహన్ని అందిస్తుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు . భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా గత నెల డిసెంబర్ 23 న రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభం అయిన అటల్ బిహారీ వాజపేయి మెమోరియల్ క్రికెట్ 8 వ ఎడిషన్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ గురువారం మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించడం జరిగింది. ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి హాజరై ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభించారు . అనంతరం ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన ఛత్రపతి శివాజీ జట్టు క్రీడాకారులకు విన్నర్ ట్రోఫీ , 15 వేల క్యాష్ ప్రైజ్ ను అందజేశారు . రన్నర్ గా నిలిచిన ముజ్జు 11 జట్టుకు రన్నర్ ట్రోఫీ 10 వేల క్యాష్ ప్రైజ్ క్రీడాకారులకు అందజేశారు . ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాలుగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి పేరు మీద క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతుందని, టోర్నమెంట్ లో పాల్గొన్న 64 జట్లు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రం క్రీడాకారులకు అడ్డ అని తెలిపారు. మంచిర్యాల జిల్లా యువత చాలా క్రీడా నైపుణ్యం ఉందని వారిని క్రీడల్లో ప్రోత్సహించడానికి ప్రతి ఏడాది క్రికెట్ , కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని , రాబోయే రోజుల్లో యువత కోసం వివిధ క్రీడల్లో మరిన్ని టోర్నమెంట్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల ముఖేష్ గౌడ్, పెద్దపల్లి పురుషోత్తం, వెరబెల్లి రవీందర్ రావు, బియ్యాల సతీష్ రావు, జోగుల శ్రీదేవి, ఆకుల అశోక్ వర్ధన్, అమిరిశెట్టి రాజ్ కుమార్, గడ్డం స్వామి రెడ్డి, మాధవరపు వెంకట రమణ రావు, రెడ్డిమళ్ళ అశోక్, బోయిని దేవేందర్, బింగి సత్యనారాయణ, చిరంజీవి, ఆడెపు కుమార స్వామి, బుద్దారపు రాజామౌళి , తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- అరైవ్%--%అలైవ్' ట్రాఫిక్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ



**మంచిర్యాల, 1, జనవరి ( ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను ద ృష్టిలో ఉంచుకొని ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం,రాంగ్ సైడ్ డ్రైవింగ్,సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన 'అరైవ్%--%అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న కీలక చర్యగా సిపి తెలిపారు. ఈనల (జనవరి) 1 నుంచి 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా,రోడ్డు భద్రతపై రూపొందించిన 'అరైవ్%--%అలైవ్' పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయంలో పోలీస్ అధికారులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందరరేగా సీపీ మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.'అరైవ్%--%అలైవ్' కార్యక్రమం ద్వారా విద్యార్థులు,యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి,అతివేగం,సిగ్నల్ జంపింగ్, మద్యం తాగి వాహనం నడపడం,మైనర్ డ్రైవింగ్ చేయరాదనే విషయాలను స్పష్టంగా తెలియజేస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనాలను స్వాధీనం చేసుకోవడం, రాత్రి సమయంలో రోడ్డు ఇరువైపులా వాహనాలు నిలిపివేయకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. చలికాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రహదారులు,ఎదురుగా వచ్చే వాహనాలు,పాదచారులు, జంతువులు,ట్రాఫిక్ సిగ్నల్స్ స్పష్టంగా కనిపించవని,ఈ పరిస్థితుల్లో అతివేగం,ఓవర్‌టేకింగ్‌కు పాల్పడకుండా జాగ్రత్త వహించాలని,తప్పనిసరిగా లో-బీమ్ హెడ్‌లైట్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. వాహనాల మధ్య సురక్షిత దూరాన్ని పాటించాలని,అకస్మాత్తుగా బ్రేకులు వేయకూడదని, లేన్ మార్చడంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అకస్మాత్తుగా బ్రేకులు వేయడం వలన వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నిర్దిష్ట వేగంతో వాహనాలు నడపడం ద్వారా స్కిడింగ్‌ను నివారించవచ్చని, తెలంగాణ పోలీస్ శాఖ సూచనలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించి,తమ ప్రయాణాన్ని సురక్షితంగా, విజయవంతంగా ముగించాలని సీపీ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల ఆదివాసీ ప్రాంతా లలో ముమ్మరంగా రోడ్డు మరమ్మతులు:....



**కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్, సులోచన, భాస్కర్ గౌడ్....**

**చింతలమానేపల్లి:జనవరి 01,(ప్రజాజ్యోతి). ప్రతినిధి:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలం పరిధిలోని కమ్మర్ గాం,మురళిగూడ గ్రామ ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతోంది. గత కొంతకాలంగా అధ్వానంగా ఉన్న ప్రధాన రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రత్యేక చొరవతో, ఆయన ఆదేశాల మేరకు ఈరోజు రోడ్డు మరమ్మతు పనులను కమ్మర్ గాం సర్పంచ్ సులోచన భాస్కర్ గౌడ్ మండల నాయకులు ఘనంగా ప్రారంభించారు గత ఎన్నికల సమయంలో గ్రామ అభివ ృద్ధికి, ముఖ్యంగా దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ఎమ్మెల్సీ దండే విఠల్‌ను కలిసి నిధుల మంజూరు కోసం విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ, తక్షణమే రోడ్డు మరమ్మతులకు ఆదేశాలు జారీ చేయడంతో పనులు పట్టాలెక్కాయి. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, "ఎమ్మెల్సీ దండే విఠల్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తాం. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్ గాం సర్పంచ్ సులోచన,భాస్కర్ గౌడ్, పెంచికల్పేట్ సర్పంచ్ షేక్ ఉస్మాన్,పెంచికల్పేట్ మాజీ జెడ్పీటీసీ సముద్రాల సరిత రాజన్న,కమ్మర్ గాం మాజీ సర్పంచ్ మధునయ్య, కొండపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్,పోతేపల్లి మాజీ సర్పంచ్ చంద్రమౌళి, మండల నాయకులు రాచకొండ క ృషా? శంకరగౌడ్ ఆత్రం బాపు, రమేష్,సంతోష్ చంద్రకాంత్ ,జనార్ధన్, బాబురావు మధుకర్ ,సకారా%శీ%, శ్రీనివాస్, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర శుభాకాంక్షలతో సీఎం కు శాలువాతో సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 01 ప్రజా జ్యోతి:** రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి ముఖ్యమంత్రిని శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క, జిల్లా అభివ ృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో మరింత బలంగా చేరేలా ముఖ్యమంత్రితో చర్చించిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివ ృద్ధి, పౌర వసతులు, విద్య, ఆరోగ్య సేవలపై ప్రత్యేక ద ృష్టి సారించాలని కోరారు.

# అప్పేపల్లి ప్రాథమిక పాఠశాలలో నూతన సంవత్సరం వేడుకలు

**సర్పంచ్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విజేతలకు బహుమతుల హామీ**



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 01 ప్రజా జ్యోతి:** అప్పేపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందరరేగా, చునార్కర్ అశోక్ పుట్టిన రోజు సందరరేగా పాఠశాల 32 మంది విద్యార్థులకు నోట్బుక్స్, పెన్స్ లను డొనేట్ చేయడం ఆనందకరంగా జరిగింది. పాఠశాల తరపున వారికి క ృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ జనవరి 26న జరగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందిస్తానని ప్రకటించడం హర్షాన్ని పుట్టించింది. వీటితో పాటు, ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతమైన ప్రతి ఒక్కరికి పాఠశాల తరపున హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేయబడినట్లు పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేను కలిసిన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులు

**మంచిర్యాల, 1, జనవరి ( ప్రజా జ్యోతి):** నూతన సంవత్సరం సందరరేగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం యూనియన్ ఆధ్వర్యంలో నాయకులు గురువారం మంచిర్యాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి , ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ , సెంట్రల్ జాయింట్ సెక్రెటరీ పానుగంటి సత్తయ్య ,సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి ,సెంట్రల్ నాయకులు ఎం డి .లాల అహ్మద్ ,బ్రాంచ్ సెక్రటరీలు గడ్డం మహిపాల్ రెడ్డి, వెంగల కుమారస్వామి లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,1,జనవరి ( ప్రజా జ్యోతి):** జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం నూతన సంవత్సరం 2026 సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పౌర సంబంధాల అధికారి మాదంశెట్టి కృష?మూర్తి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, మండల తాసిల్దార్లు వివిధ విభాగాల అధికారులు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. అధికారులకు, సిబ్బందికి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి

**పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కఠిన చర్యలు**

**ఆపరేషన్ స్మైల్%--%12 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : జిల్లా ఎస్పీ నితిక పంత్**



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 01 ప్రజా జ్యోతి :** బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్%--%12 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపిఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..., ప్రాప్రమాదకర పరిస్థితుల్లో పని చేస్తున్న పిల్లలను, తప్పిపోయిన పిల్లలను గుర్తించి రక్షించడం, వారికి పునరావాసం కల్పించడం, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ లక్ష్య సాధన కోసం ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, షాపింగ్ మాల్స్, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు నిర్వహించి, పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రత్యేకంగా రెండు బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. తనిఖీల్లో గుర్తించిన పిల్లలను వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని, అనాథ పిల్లలను కేర్ హోమ్‌లకు తరలించే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 కు సమాచారం ఇవ్వాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ప్రతి ఏటా జనవరి 1 నుండి జనవరి 31 వరకు పోలీసు శాఖ, విద్య శాఖ, కార్మిక శాఖ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ సమన్వయంతో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

# ఘనంగా భీమా కోరేగావ్ శౌర్య దివస్, నూతన సంవత్సరం వేడుకలు



**వాంకిడి,జనవరి 01(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండల కేంద్రంలోని జీతం బుద్ధ విహార్ లో గురువారం గురువారం 208వ భీమ కోరేగావ్ శౌర్య దివస్ తోపాటు,నూతన్ సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ గౌతమ్ బుద్ధుని తోపాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి బుద్ధ మందన నిర్వహించారు.1818 జనవరి 1 న భీమా కోరేగావ్ గ్రామంలో అంటరాని తనానికి వ్యతిరేకంగా,తమ అస్తిత్వ%శీ% కోసం పేష్వ రాజుల 28 వేల సైన్యంతో కేవలం 500 మంది మహార్ బెటాలియన్ పోరాడి విజయ సాధించిన దివస్ ను భీమా కోరేగావ్ శౌర్య దివస్ గా జరుపు కోవటం ఆనవాయితీ.అందులో భాగంగా వాంకిడి మండల కేంద్రంలో నూతన సంవత్సరం మొదటి రోజు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, వాంకిడి సర్పంచ్ చునార్కర్ సతీష్ ,ఉప సర్పంచ్ దీపక్ ముండే,కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, రమాబాయి మహిళా మండలి, సిద్ధార్థ యువజన సంఘం, సొంత సైనిక్ దళ్ నాయకులు పాల్గొన్నారు.



# రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలి

**బిఎస్పి శ్రేణులకు జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ పిలుపు**

**మంచిర్యాల, 1, జనవరి ( ప్రజా జ్యోతి):** రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు . బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా సమావేశం గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల మామ్స్ మిల్లెట్స్ హోటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశం వాడి వేడిగా సాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిలాలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఏనుగు జెండా ఎగరవేస్తామన్నారు. జిల్లాలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కు మరియు అన్ని మునిసిపాలిటీలతోపాటు, మందమరి మున్సిపాలిటీకి కూడా ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జగిత్యాల జిల్లాల జోనల్ ఇన్చార్జ్ కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మంచిర్యాల జిల్లా ఇన్చార్జులు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, మంచిర్యాల జిల్లా నాయకులు బూడిద మల్లేష్, ఎన్ రెడ్డి తిరుపతి, మడిపల్లి రాములు,మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ ల డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల

**మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ కే సంపత్ కుమార్**

**మంచిర్యాల, 1, జనవరి ( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి హైదరాబాదు, అలాగే హైదరాబాదు పురపాలక పరిపాలన శాఖ సంచాలకల ఆదేశం ప్రకారం మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026 నిర్వహణ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల కార్పొరేషన్ డివిజన్లో డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను గురువారం మున్సిపల్ కమిషనర్ కే సంపత్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లడుతూ ,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 60 డివిజన్ ల డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రజలను కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు అసిస్టెంట్ కమిషనర్ బి రాజ మనోహార్ మేనేజర్ ప్లన్ కరుణాకర్ రెవెన్యూ ఆఫీసర్ కె శ్రీనివాసరెడ్డి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కోతులకే రాజ్యం- ప్రజల కష్టం!






**మంచిర్యాలరూరల్ జనవరి 01(ప్రజాజ్యోతి):** పాత మంచిర్యాల పట్టణంలో కోతుల బెడద ప్రజల సహనాన్ని పరీక్షిస్తోంది. ఇళ్లలోకి చొరబడి ఆహారం ఎత్తుకుపోవడం,పిల్లలు%--%వ ృద్ధులపై దాడులు చేయడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం నిత్యక ృత్యంగా మారింది. అయినా ఈ సమస్యపై ఫారెస్ట్ శాఖ తీసుకుంటున్న చర్యలు శూన్యానికి సమానంగా ఉండడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఇది అడవుల్లో జరిగే సమస్య కాదు,ఇది నేరుగా ప్రజల ఇళ్లలో జరుగుతున్న అత్యవసర సమస్య. ఉదయం తలుపు తీయాలంటే భయం,పిల్లలను స్కూల్‌కు పంపాలంటే ఆందోళన,వ ృద్ధులు బయటకు అడుగు పెట్టాలంటే ప్రాణ భయయిఇదే నేడు పాత మంచిర్యాల ప్రజల జీవన వాస్తవం. ఇంత తీవ్రమైన పరిస్థితి నెలకొన్నా సంబంధిత అధికారులు మాత్రం కళ్లప్పగించి చూస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అడవుల నాశనం,సహజ ఆహార వనరుల కొరత వల్ల కోతులు పట్టణాల్లోకి వస్తున్నాయన్న విషయం ఫారెస్ట్ శాఖకు తెలియనిది కాదు. మరి తెలిసి కూడా చర్యలు ఎందుకు లేవని ప్రజలు పదేపదే ఫిర్యాదులు చేస్తున్నా,ఏకారణం పట్టించుకోవడం లేదని అధికారుల అలసత్వం వల్లే ఈ సమస్య రోజురోజుకీ భయంకర రూపం దాలుస్తోందన్న వాదనలకు బలం చేకూరుతోంది. కోతులను శాస్త్రీయంగా పట్టివేయడం,అటవీ ప్రాంతాల్లో పునరావాసం కల్పించడం,అడవుల్లో ఆహార వనరులు పెంపొందించడం వంటి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఫారెస్ట్ శాఖదే. కానీ ఇవన్నీ ఫైళ్లలోనే మిగిలిపోతున్నాయన్న భావన ప్రజల్లో బలంగా ఉంది. ప్రజల భద్రత కన్నా అధికారుల నిర్లక్ష్యమే ఎక్కువగా కనిపిస్తోంది. ప్రశ్న ఒక్కటేకోతుల దాడిలో ఎవరో ఒకరు తీవ్రంగా గాయపడితే గానీ చర్యలు ఉండవా లేదా ఏదైనా ప్రాణనష్టం జరిగితేనే అధికారులు కదులుతారా లేదా అనేది ప్రశ్నగా మారింది. పాత మంచిర్యాల ప్రజలు దయనీయ పరిస్థితి, తమ హక్కును అడుగుతున్నారు. ప్రశాంతంగా జీవించే హక్కును, భద్రతతో ఉండే హక్కును. ఇకనైనా ఫారెస్ట్ శాఖ మేల్కొని తక్షణ చర్యలు తీసుకోకపోతే,ఈ సమస్య ప్రజా ఉద్యమంగా మారే ప్రమాదం ఉందన్న హెచ్చరికను అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉంది.

**ఇది హెచ్చరిక కాదు**

ఇది ప్రజల ఆగ్రహానికి ముందస్తు సంకేతం అని అధికారులు గ్రహించాలి.

# గంగాపూర్ బాలాజీ దేవాలయంలో కొత్త మేనేజర్ బాధ్యతలు: వేణుగోపాల్ గుప్తా పదవీ స్వీకరణ



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 01 ప్రజా జ్యోతి:** గంగాపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయ కొత్త మేనేజర్‌గా గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా బాధ్యతలు స్వీకరించారు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో గురువారం (01-01-2026) గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా దేవాలయ కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు, మునుపటి మేనేజర్ గుర్రాల బాపురెడ్డి చేతుల మీదుగా ఆయనకు పదవీ బాధ్యతలు అప్పగించారు. స్థానికులు, భక్తులు మరియు పరిపాలకులు గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తాకు అభినందనలు తెలియజేశారు మరియు శుభాకాంక్షలు తెలిపారు

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియామకంపై కాంగ్రెస్ నేతల ఆవేదన



**ఆసిఫాబాద్ టౌన్, జనవరి 1 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవిని కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి ఇవ్వాల్సి ఉండగా, బీఆర్ఎస్ పార్టీకి చెందిన సెండే శంకర్‌కు కేటాయించడంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీవ్ర అసంత ృప్తిని వ్యక్తం చేశారు. ఈ మేరకు వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, మాజీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జీవన్ గురువారం తమ ఆవేదనను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ జెండా మోసి సంవత్సరాల తరబడి పనిచేసిన కార్యకర్తలు, సీనియర్ నాయకులను పక్కనపెట్టి బీఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తికి నామినేట్ పదవి ఇవ్వడం అన్యాయమని విమర్శించారు. గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క ృషి చేసిన వారికి న్యాయం జరగలేదని పేర్కొన్నారు. ఇదే సమయంలో తెలీ కుల సంఘం నాయకులు స్పందిస్తూ, తమ కులానికి డైరెక్టర్ పదవి రావడాన్ని కాంగ్రెస్ నాయకులు జీరి?ంచుకోలేకపోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున వైరాగడే మారుతిని డైరెక్టర్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నప్పటికీ, బీఆర్ఎస్ నాయకుడు సెండే శంకర్‌కు డైరెక్టర్ పదవి ఇవ్వడం అన్యాయమని అభిప్రాయపడ్డారు. ఆయనను తొలగించి, అర్హత కలిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడికి డైరెక్టర్ పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు. నామినేట్ పదవులు పార్టీ కోసం కష్టపడిన వారికే ఇవ్వాలన్న సంప్రదాయాన్ని విస్మరించారని కాంగ్రెస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర?యం వల్ల నిబద్ధత కలిగిన కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొంటూ, పార్టీ అధిష్టానం ఈ అంశంపై పునరాలోచన చేసి న్యాయం చేయాలని వారు కోరారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత....

**సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు..**



**చింతలమానేపల్లి:జనవరి 01,(ప్రజాజ్యోతి). ప్రతినిధి:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లిమండలం బాలాజీ అనుకోడ గ్రామానికి చెందిన వేస్రం శంకరి నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి నిన్న హఠాత్తుగా చనిపోవడం జరిగిందని,విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే  డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు  తక్షణ ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎల్ములమల్లయ్య,, ఉప సర్పంచ్ డబ్బులు మురళి, దుర్గం క ృష?, కామెడీ ఇనేస్ రావు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలతో సర్పంచ్ కు శాలువా తో సన్మానం

**వాంకిడి జనవరి 01( ప్రజా జ్యోతి):** చిచ్చు పల్లి గ్రామపంచాయతీ గ్రామానికి వెళ్లిన డోడ్డీగూడ సర్పంచ్ మాడవి నాగోరావు,ఉప సర్పంచ్ దుర్గం భీంరావ్, సర్పంచ్ కొర్వేత పద్మ, మాజీ సర్పంచ్ కోర్వేత జంగు,ఆత్రం భీంరావ్,జంగు వాడై భీంరావ్,పుంజు,గ్రామాల పటేల్,వార్డ్ మెంబర్స్, మర్యాదపూర్వకంగా కలిశారు. అన్నదానం కార్యక్రమం  సర్పంచ్ కోర్వేత పద్మ,మాజీ కోర్వేత జంగు  కలిసి ముఖ్యమంత్రిని శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.  గ్రామపంచాయతీ అభివ ృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో మరింత బలంగా చేరేలా చర్చించిందని తెలిపారు. గ్రామం  అభివ ృద్ధి, , విద్య, ఆరోగ్య సేవలపై ప్రత్యేక ద ృష్టి సారించాలని కోరారు.

# సిర్పూర్ (టి) జడ్పీఎస్ఎస్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్  విధులు నిర్వహిస్తున్న సాంబశివుడు మండల విద్యాధికారిగా పదవి బాధ్యతలు చేపడుతున్న సందర్భ

**జనవరి 1, సిర్పూర్(టి)నియో జకవర్గస్థాయి ప్రజాజ్యోతి  ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శాంబశివుడు ఇటీవలే మండల విద్యాధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భలో వారిని మధ్యాహ్న భోజన కార్మికురాలు రూప ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలల మధ్యన భోజన కార్మికులు పూలదండలతో సత్కరించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి రూప మాట్లాడుతూ... సాంబశివుడు ఉన్నత పాఠశాల ఈ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తూనే మండల విద్యాధికారిగా పదవి బాధ్యతలు చేపట్టడం సంతోషకరమని అన్నారు. పారదర్శకతతో జాబుదారితలంతో నీతి నిజాయితీతో జడ్పీహెచ్ఎస్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తూనే మండలం లోని ఉన్నత, ప్రాథమికోన్నత,  ప్రాథమిక పాఠశాలల పాఠశాల లతో పాటు అన్ని వసతి గ ృహా లకు మండల విద్యార్థిగారిగా అదనపు బాధ్యతలు చేపడు తున్నారని పేరు చేస్తున్న  సేవ లను కొనియాడుతూ ఈరోజు సాంబశివుడునీ స్వీట్లు తినిపించి పూలదండలతో సత్కరించి శాలు వలతో ఘనంగా సన్మానించామని అన్నారు. ఇదే మాదిరిగా సాంబ శివుడు సార్ ఇంకా ఉన్నత పద వులు చేపట్టాలని కాంక్షించారు.